విలేకరులు కావలెను
నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 14 సం॥లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 15వ సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జిల్లా రిపోర్టర్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.
ఆసక్తి కలవారు సంప్రదించగలరు
జి. వెంకటేశ్వర్లు సెల్: 9849 128 915
నవ భారత్ కో-ఆర్డినేటర్

# నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక

Click Here
E - PAPER

శుక్రవారం | 04 - 07 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 18 | సంచిక: 249 | పేజీలు : 12 | వెల : 2/-



# హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతాం - సీఎం రేవంత్

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు.



హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హెూటల్‌కు ఖర్గే చేరుకున్నారు.

అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హెూటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు.జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.




# తీవ్ర జ్వరం..



## ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఆయన సీజనల్ జ్వరంతో బాధపడుతున్నారు. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది.అదీకాక.. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే.ఈ విచారణ అనంతరం కేసీఆర్.. నేరుగా తన ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఈ రోజు తన ఫామ్ హౌస్ నుంచి నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్ చేరుకున్నారు. అయితే అక్కడ కేసీఆర్‌కు డాక్టర్లు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కానీ మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. అందుకు ఆసుపత్రిలో చేరాలంటూ వారు సూచించారు.దీంతో సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు. కేసీఆర్ వెంట ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు. మరికాసేపట్లో కేసీఆర్ ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్‌ను వైద్యులు విడుదల చేసే అవకాశముందని తెలుస్తుంది. మరోవైపు కేసీఆర్ ఆసుపత్రిలో చేరడంతో.. సోమాజిగూడకు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు చేరుకుంటున్నారు. యశోద ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు..



హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి

మాజీ మంత్రి హరీష్‌రావుకి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ

2లో

# బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థిపై నిర్ణయం తీసుకోలేదు




హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉపఎన్నికలో బీజేపీ తరఫున అభ్యర్థిని ఇంకా నిర్ణయించలేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీరామ్‌నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను ఉప ఎన్నికలో పోటీ చేసే అభ్యర్థి విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఇంకా ఏమీ అనుకోలేదన్నారు.కేటీఆర్ అందించిన స్క్రిప్ట్‌నే మీరూ చదువుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారన్న విలేకరుల ప్రశ్నకు.. సీఎం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ కళాశాల ఆడిటోరియంలో బీజేపీ మహిళామోర్చా ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ' అంశంపై నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ

2లో

# గణేష్ నిమజ్జనానికి కృత్రిమ కొలనులు



హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి

గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ముందస్తు ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ(%+ఎవీజ%) దృష్టి సారించింది. కృత్రిమ కొలనుల ఏర్పాటుకు ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ బుధవారం టెండర్ నోటిఫికేషన్ ప్రకటించింది. 10 మీటర్ల వెడల్పు, 20 మీటర్ల పొడవు, 1.32 మీటర్ల లోతుతో ఉండే పీవీసీ పోర్టబుల్ పాండ్‌లు అవసరమని టెండర్‌లో పేర్కొంది. 2.36 లక్షల లీటర్ల నీరు పట్టే సామర్థ్యంతో కృత్రిమ కొలనులు ఏర్పాటు చేయనున్నారు.మొదటి విడతగా సికింద్రాబాద్ జోన్ పరిధిలో 50 కొలనుల ఏర్పాటు కోసం బిడ్‌లు ఆహ్వానించారు. ఇతర జోన్లలోనూ అవసరాన్ని బట్టి కొలనులు ఏర్పాటు చేయనున్నట్టు ఇంజనీరింగ్ విభాగం అధికారొకరు తెలిపారు. ఆగస్టు 27న వినాయక చవితి ఉంది. నవరాత్రుల పూజల అనంతరం సెప్టెంబర్ 6వ తేదీన సామూహిక నిమజ్జనం జరిగే అవకాశముంది. వినాయక చవితి మరునాటి నుంచే నిమజ్జనాలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఆగస్టు మూడో వారంలో కొలనులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.

# హ్యామ్ రోడ్లు..

## త్వరలోనే టెండర్లకు పిలుపు

2

నవభారత్



# బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థిపై నిర్ణయం తీసుకోలేదు

**మొదటిపేజీ తరువాయి**

అంబేడ్కర్ రూపకల్పన చేసిన మహోన్నత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక విధానాలను అనుసరిస్తూ నైతిక విలువలతో కూడిన పాలనను నరేంద్రమోదీ అందిస్తున్నారని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఎలా చెరబట్టారనే విషయాలు నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజులు దేశ చరిత్రలో ఒక మచ్చలా మిగిలిపోయాయని అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ డీకే ఆరుణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, నేతలు డాక్టర్ ఎం.గౌతమ్‌రావు, లంకల దీపక్‌రెడ్డి, మహిళా మోర్చా నేతలు శిల్పారెడ్డి, రాజు నేత, తులసి, సమత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు..

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత లేఖ రాసింది బీఆర్‌ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు బీసీలకు కేసీఆర్ చేసింది ఏంటని నిలదీశారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కవిత ఇప్పటిదాకా బీసీల కోసం ఒక్కమాట అయినా మాట్లాడారా అని నిలదీశారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత.. తన ఉనికి కోసమే మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌తో ఆస్తి పంపకాల వాటా కోసమే కవిత తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతోందని విమర్శించారు. కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసిందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.

బీజేపీకి మహేష్ గౌడ్ కౌంటర్..

బీజేపీకి మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం బీసీ నాయకుడు దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అనేకమందికి అవకాశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. మైనార్టీలకు త్వరలోనే అవకాశం ఇస్తామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మహేష్ గౌడ్ సీరియస్..కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉంటామని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామకరణం చేశాం: మహేష్ గౌడ్..ంపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామకరణం చేశామని మహేష్ గౌడ్ తెలిపారు. ఈరోజు (గురువారం) సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హైదరాబాద్‌కి వస్తున్నారని చెప్పారు. రేపు (శుక్రవారం) పీఏసీ సమావేశంలో ఖర్గే పాల్గొంటారని అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సమావేశాల్లో ఖర్గే పాల్గొంటారని చెప్పుకొచ్చారు. రేపటి సమావేశంలో పలువురు గ్రామ, జిల్లా కమిటీల అధ్యక్షులకు మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఎల్బీ స్టేడియానికి వస్తారని మహేష్ గౌడ్ వెల్లడించారు.

కాగా..గురువారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే రానున్నారు. తాజ్ డెక్కన్ హోటల్‌లో ఖర్గే బస చేయనున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10:30కి గాంధీ భవన్‌లో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరుగనుంది. 12 గంటలకు పీసీసీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో ఖర్గే పాల్గొననున్నారు. రాష్ట్ర రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ వ్యూహాలపై చర్చించనున్నారు. సాయంత్రం %బాదీ% స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొననున్నారు.

# హ్యామ్ రోడ్లు.. త్వరలోనే టెండర్లకు పిలుపు: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి**

హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు (గురువారం) ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్‌లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.గత ప్రభుత్వం 42 బ్రిడ్జిలను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్‌అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు.

కేంద్ర మంత్రి గడ్కరీ ఆన్ గోయింగ్ పనులకు రూ.300 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ నెలలో గడ్కరీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుస్తామని.. ఆర్‌ఆర్‌ఆర్‌కు అనుమతులు తెచ్చుకుంటామన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కేసీఆర్ ఆర్ అండ్ బీని వదిలేశారని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు,ఈఎన్సీటీ జయ భారతి, సీఈలు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి పలువురు ఎస్‌ఈలు, ఈ.ఈ, ఏ.ఈ తదితరులు ఉన్నారు.

# అన్ని అనుమతులతో ఇంటి నిర్మాణం

**రాజకీయంగా బదనాం చేయడానికే ఆరోపణలు**

**స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుల ను దూరం చేసే కుట్ర**

**మాజీ జెడ్పీటిసి తూర్పాటి సారయ్య, హరి ప్రసాద్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ జూలై 03**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ సమీపం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తూర్పాటి హరిప్రసాద్ తండ్రి మాజీ జెడ్పీటిసి తూర్పాటి సారయ్య మాట్లాడుతూ అన్ని అనుమతులు పొంది ఇంటి నిర్మాణం చేపడుతుండ గా కొంతమంది కావాలనే తనపై, తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని బాధితులు అన్నారు. ఈమేరకు గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ 100 పిట్ల రోడ్డు లోని సర్వేనెంబర్ 257లో దుబాసి రోషమ్మ వద్ద నుండి రెండు ఎకరాల 18గుంటల భూమిని ఆడేపు రంగయ్య, నాగుల సూర్యనారాయణలు 1985లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇట్టి భూమి లో 20గుంటలను గోక మల్లయ్య, మరో 20గుంటల భూమిని నార్ల జగదీశ్వరయ్య, దూదేకుల ఉస్మాన్ లు కొనుగోలు చేసి వెంచర్ ద్వారా ఫ్లాట్లుగా చేసి అమ్ముకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నాగుర్ల జగదీశ్వరయ్య, దూదేకుల ఉస్మాన్ చేసిన 20గుంటల వెంచర్ లో ప్లాట్ నెంబర్ 8, 100ఫీట్ల రోడ్డు, 30ఫీట్ల రోడ్డు వసతులు కలిగిన 327గజాల స్థలాన్ని వెల్ది సాంబయ్య సుమారు 43సంవత్సరాల క్రితం కొనుగోలు చేసినట్లు తెలిపారు.వెల్ది సాంబయ్య మరణం ఆయన కుటుంబ సభ్యుల (వారసుల) నుండి అట్టి స్థలాన్ని తూర్పాటి శ్రీనివాస్ తో కలిసి తాను (తూర్పాటి హరిప్రసాద్) కొనుగోలు చేసి పార్టిషన్ చేసుకున్నట్లు తెలిపారు. పార్టిషన్ అనంతరం తాను మున్సిపల్ కార్పొరేషన్ నుండి అన్ని అనుమతులు పొంది ఇంటి నిర్మాణం చేపడుతున్న క్రమంలో షాబోతు ఉమా శ్రీనివాస్ దంపతులు (ఓపోలీస్ అధికారి అత్త మామలు), గౌసియా బేగం లు తప్పుడు పత్రాల తో తన ఫ్లాట్లోకి అక్రమంగా ప్రవేశించి కాంపౌండ్ వాల్ నిర్మించగా తాము హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు సూచన మేరకు వరంగల్ మున్సిపల్ అధికారులు కాంపౌండ్ వాల్ ను కూల్చి వేయడం జరిగిందన్నారు. అనంతరం షాబోతు ఉమా శ్రీనివాస్ దంపతులు వారి వద్ద ఉన్న నకిలీ డాక్యుమెంట్స్ వెలిగేటి రవికుమార్ కు అమ్మడం జరిగిందన్నారు. అనంతరం వెలిగేటి రవికుమార్ అనేకసార్లు గుండాల తో కలిసి మారునాయుధాల తో తాను కట్టుకునే గృహ నిర్మాణంపై అనేకసార్లు దాడులు చేస్తూ, నాతోపాటు మా కుటుంబ సభ్యులను బూతులు తిడుతూ చంపుతానని బెదిరించాడన్నారు. చివరికి తాము హైకోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకువచ్చి సంబంధిత శాఖ అధికారుల సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు. నిజాలు ఈవిధంగా ఉంటే కొంతమంది కావాలనే తమకు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు, కాంగ్రెస్ నాయకులు దిలీప్, రాజేష్, ఇంతియాజ్, తదితరులు సహకరిస్తున్నారని మీడియా లో తప్పుడు కథనాలు ప్రచురిస్తూ రాజకీయంగా మాకుటుంబాన్ని (తన తండ్రి మాజీ జెడ్పీటిసి తూర్పాటి సారయ్య, తల్లి స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన) బదనాం చేయడానికి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యేను ఇతర కాంగ్రెస్ నాయకుల ను మా నుండి దూరం చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తమ కుటుంబంపై అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.

## తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదాలు.. ముగ్గురు మృతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (నవభారత్) జూలై 3..**

కంది మండలం చేర్యాల గేటు వద్ద బధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లారీని కారు ఢీ కొనడంతో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ మృతిచెందారు. ఎస్ఐని ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు నిర్వహించి తిరిగి వస్తుండగా ఈ ఘటనచోటుచేసుకుంది. ఎస్ఐ రాజేశ్వర్ సంగారెడ్డిలోని చాణక్యపురి కాలనీలో నివాసం ఉంటున్నారు. ఎస్ఐ మృతిచెందడంతో ఆ కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు మృతినిజామాబాద్ జిల్లాలోని పెద్ద కొడప్‌గల్ మండలం జగన్నాథ్‌పల్లి శివారులో 161వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న కంటెయినర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ మరొకరిని చికిత్స నిమిత్తం బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు. మృతులు జుక్కల్ మండలం మహమ్మదాబాద్‌కు చెందిన పోనుగంటి వెంకట్ (21), మంగలి గణేష్(19)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## వరద ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వడ్డిగూడెంలో వైద్య శిభిరం



**(చింతూరు,నవభారత్,జూలై 3)**

గోదావరి వరదల ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా, గురువారం వి.ఆర్.పురం మండలం, వడ్డిగూడెం గ్రామ పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే మిరియాల.శిరీషదేవి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య శిభిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి తరలి వచ్చిన రోగులకు వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడారు. సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో దోమ తెరలు వాడాలని సూచించారు. కాచి చల్లార్చి, వడపోసిన నీటినే త్రాగాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, కూటమి నాయకులు బొర్రా.నరసింహారావు, బొర్రా.నరేష్, ముత్యాల.సిద్ధార్థ (సిద్దు), ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి మండలం సివిల్ సప్లై వేరాహస్ గోడం ఇన్చార్జి మేడంకి సమ్మె నోటీసు ఇచ్చిన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు కంచర్ల జమలయ్య జిల్లా కార్యదర్శివ గెద్దాడి నగేష్**



**నవభారత్ కొత్తగూడెం జూలై 03**

సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం అమాలి కార్మికుల ఉద్దేశించి కంచర్ల జమలయ్య గద్దెడి నాగేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మాలి కార్మికులు పోరాటం చేస్తున్న గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోగా నిత్యం గోడంకు వచ్చే లారీలు ఎగుమతి దిగుమతి చేస్తున్న కింటకు రేటు పెంచకపోవటం ప్రభుత్వం మొండి వైఖరి నిరసిస్తూ జులై 9 వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికుల పాల్గొని మన హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అమాలి కార్మికులు ముటలుమెసి రెక్కలరిగే విధంగా కష్టపడుతున్న 60 సంవత్సరాలు దాటిన అమాలి కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయకపోవడం అత్యంత బాధాకరం లిఈ జులై 9 వ తారీకు సమ్మె సందర్భంగా ప్రభుత్వాలు మేల్కొని అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అమాలి సంఘం నాయకులు మేస్త్రీలు వెలిశాల రమణయ్య అల్లి ముత్తయ్య అమాలి సంఘం సభ్యులు తురసాటి సారయ్య రాయల వెంకటేశ్వర్లుసంఘం జనార్ధన్ తురాపటి కొమరయ్య విద్యా దామోదర్ ఇంకా అమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఘనంగా నిర్వహణ

**వెదిరె సికిందర్ రెడ్డి అధ్యక్షతన తుర్కయంజాల్‌లో నిర్వహణ**








**నవభారత్ రంగారెడ్డి జిల్లా బ్యూరో జులై 3**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం తుర్కయంజాల్ లో వైభవంగా జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా ఇంచార్జ్ లు రాంరెడ్డి, అరవింద్ మరియు అసెంబ్లీ ఇంచార్జ్ లు మోసిన్, భరత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాల గురించి ప్రజలకు వివరించి, వారిలో చైతన్యం కలిగించాలి. అలాగే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటుపడాలి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ బాలశివుడు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున యశ్వంత్, జిల్లా జనరల్ సెక్రటరీ రామకృష్ణ యాదవ్, జిల్లా సెక్రటరీ అనుకిరణ్ రెడ్డి, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అమరేందర్ హరికృష్ణ ఇమ్రాన్, కమిటీ సభ్యులు రావుల నాగరాజ్, సాయి ప్రణయ్, గుడ్ల అర్జున్, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు అనీష్ రెడ్డి, బిక్షపతి, రాఘవ, విష్ణు, నితిన్, ప్రణీత్ యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.సమావేశం మొత్తం ఉత్సాహభరితంగా సాగింది. యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమీకరణతో పార్టీ బలోపేతానికి మరింత బలం చేకూరింది.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమవతి.



**నవభారత్ సిద్దిపేట జూలై 03.**

చేర్యాల మండల కేంద్రంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమవతి పంపిణి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల లబ్ధిదారులకు 636 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, శుక్రవారం నుండే ఇండ్ల నిర్మాణం చేపట్టి మూడు నెలల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఇంటి నిర్మాణ ప్రగతిని బట్టి వారం పది రోజులకు ఒకసారి బిల్లులు మంజూరు అవుతాయన్నారు.ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి విధిగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ నికి 3000 ఇండ్లు మంజూరు చేశారని,జుల్ల 14న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారన్నారు. రైతుల భూ సమస్యలను భూభారతి ద్వార శాశ్వత పరిష్కారం చేయడానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ అయ్యేలా ముఖ్యమంత్రి దృష్టికి మరియు రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి డివిజన్ అయ్యేలా చేస్తానన్నారు.ఇందిరమ్మ ఇంటిని మొదట పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వచ్చి స్వంత ఖర్చులతో గృహ ప్రవేశం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, సిద్దిపేట ఆర్డీవో సదానందం, జెడ్పిసిఓ రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ ఏడి గ్రౌండ్ వాటర్ నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
శుక్రవారం 04 జూలై 2025

# సంపాదకీయం

## ఆత్మహత్యల్లో హంతకులెవరు

ఆత్మహత్యలు చర్చనీయాంశంగా మారాయి అంటే, మన సమాజంలో ఆత్మహత్యల రేటు పెరిగిందని అర్థం. హతుడే హంతకుడైనప్పుడు దాన్ని ఆత్మహత్య అంటారు. హంతకుడు మరొకడైనప్పుడు దాన్ని హత్య అంటారు. మన కుటుంబ, దాంపత్య వ్యవస్థల్లో చెలరేగుతున్న సంక్షోభాలకు ఇవి సంకేతాలు. సమాజంలో ఏదైనా సరే, పాతదిపోయి కొత్తది రాకతప్పదు. అయితే, మనం మరచిపోకూడని అంశం ఏమంటే- పాత దానితోపాటు పాత నిబంధనలు పోయినట్టే... కొత్త దానితోపాటు కొత్త నిబంధనలు వస్తాయి. వాటిని పాటించక తప్పదు. వివాహిత స్త్రీతో వివాహేతర సంబంధాన్ని కొనసాగించే పురుషుల్ని గతంలో నేరస్తులుగా భావించి శిక్షించేవారు. ఇప్పుడు వాటిని న్యాయస్థానాలు శిక్షార్హమైన నేరంగా పరిగణించడం లేదుబీ కేవలం సామాజిక తప్పిదంగా మాత్రమే భావిస్తున్నాయి. వివాహేతర సంబంధంలోకి ప్రవేశించిన-వివాహిత స్త్రీకి ఆమె భర్త, వివాహిత పురుషుడికి అతని భార్య విడాకులు ఇవ్వవచ్చు. అయితే విడాకులు ఇవ్వడం కూడా అంత సులువుకాదు. దానికి అనేక ఆర్థిక పరిమితులుంటాయి.ఆత్మహత్యల్లో ఒక అమూర్త(కనిపించని) హంతకురాలు ఉంటుందిబీ అది సమాజం. కటువుగా అనిపించవచ్చుగానీ, అదే నిజం. సామాజిక అనుబంధాలు, నియమాల కారణంగానే ఆత్మహత్యలు జరుగుతాయని 19వ శతాబ్దపు సమాజ శాస్త్రవేత్త డేవిడ్ ఎమిల్ డ్యూర్కైమ్ తెలిపాడు. ఆయన 1897లో 'లా సూసైడ్' పేరిట ఆత్మహత్యలపై ఒక విస్తార సిద్ధాంత గ్రంథాన్ని రాశాడు. ఆ సిద్ధాంతాన్నే సమాజ విశ్లేషకులు, పరిశోధకులు ఇప్పటికీ ప్రామాణికంగా భావిస్తుంటారు.డ్యూర్కైమ్ సిద్ధాంతం ప్రకారం ఆత్మహత్యలు నాలుగు రకాలు. మనుషులతో అనుబంధాలు ఎక్కువైనవారు వారికోసం చనిపోవడానికి సిద్ధమవుతారు. ప్రజల్ని విపరీతంగా ప్రేమించే విప్లవకారులు ప్రజలకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడడాన్ని మనం ఇప్పటికీ చూడవచ్చు. ఇది బలిదానాల ఆత్మహత్య. మనుషులను అతిగా ద్వేషించేవారు కూడా అనుబంధాలు పూర్తిగా లోపించి, ఒంటరివారైపోయి ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇది అహంభావ ఆత్మహత్య . అధిక నియంత్రణ, నిర్బంధాలను తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడతారు. ఇది బలవన్మరణం నియమ నిబంధనల్ని బంధనాలుగా భావించేవారు కూడా ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇది నిబంధనోల్లంఘన ఆత్మహత్య. నిబంధనల్ని ఉల్లంఘిస్తున్నప్పుడు మనకు అభ్యుదయకరంగా, విప్లవకరంగా అనిపిస్తుంటుంది. ఉల్లంఘించలేకపోతే.. ఓ సాలెగూడు బంధించేస్తున్నట్టు అనిపిస్తుంటుంది. పాత నిబంధనల్ని ఉల్లంఘించినప్పటికీ కొత్త నిబంధనల్ని రూపొందించుకుని పాటించేవారు బహు అరుదుగా ఉంటారు. వాళ్లు మార్గదర్శకులు అవుతారు.

ఆత్మహత్యల రేటు కొన్ని దేశాల్లో ఎక్కువగానూ, కొన్ని దేశాల్లో తక్కువగానూ ఉంటుంది. దానికి కారణం ఆయా సమాజాల్లోని సంఘీభావ స్థాయిల్లో వ్యక్తమయ్యే హెచ్చుతగ్గులే. మనం కల్లోల దేశాలుగా భావించే ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్‌లలో ఆత్మహత్యల రేటు చాలా తక్కువ. అభివృద్ధి చెందుతున్న, చెందిన దేశాల్లో ఆత్మహత్యల రేటు చాలా ఎక్కువ. సంఖ్యాపరంగా చూస్తే అత్యధిక ఆత్మహత్యలు మనదేశంలోనే జరుగుతున్నాయి. చారిత్రక దశలను బట్టి ఆత్మహత్యల రేటు మారుతూ ఉంటుంది. ఉద్యమాలు, విప్లవ పోరాటాలు, పొరుగుదేశాలతో యుద్ధాలు కొనసాగుతున్న కాలంలో మనుషుల మధ్య అనుబంధాలు, సంఘీభావం చాలా ఉన్నతస్థాయిల్లో ఉంటాయి. ఆ ఉద్యమాలు, యుద్ధాలు, పోరాటాలు ముగిశాక ఫలాల కోసం పోటీ పెరిగి సంఘీభావం అంతరించిపోతుంది. సామాజిక నైతికతను, న్యాయ నియమాలనూ ఉల్లంఘించే ఒక అరాచక సంస్కృతి విజృంభిస్తుంది. అలాంటి దశల్లోనే ఆత్మహత్యల రేటు పెరుగుతుంది. ప్రేమైక సంఘీభావ సమాజాల్లో (%ూశ్రీతీబఱఅఱ రాశీఱఅవ్ఎ%) ఆత్మహత్యల రేటు తక్కువగా ఉంటుందని, విద్వేష సమాజాల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంటుందని పదేళ్లక్రితం సోషల్ మీడియాలో నేనొక పోస్టు పెట్టాను. ఉత్తరాంధ్రకు చెందిన ఓ మహిళా లెక్చరర్ నా వాదనను గట్టిగా వ్యతిరేకించారు. ఆందోళన, ఒత్తిడి, కుంగుబాటు తదితర మానసిక దౌర్బల్యాల కారణంగానే ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటారని ఆమె వాదించారు. కొన్ని రోజుల పాటు మా మధ్య వాదన కొనసాగింది. నేను సమాజశాస్త్ర విద్యార్థిని, ఆమె మనస్తత్వశాస్త్ర ఉపన్యాసకురాలు. మా మధ్య ఎక్కడా రాజీ కుదరలేదు. విషాదకర విషయం ఏమిటంటే... సదరు అధ్యాపకురాలు ఓ మూడు నాలుగేళ్ల తర్వాత ఆత్మహత్య చేసుకున్నారు. ఆమెకు పెళ్లయిందిబీ భర్త ఉన్నాడు. విడాకులు తీసుకోకుండా మరో వ్యక్తితో సహజీవనం ఆరంభించారట. అతనూ వివాహితుడు, భార్యా, పిల్లలు ఉన్నారు. అతను కూడా విడాకులు తీసుకోలేదు. కనీసం భార్య నుంచి నిరభ్యంతర పత్రం (%చీూజ%) కూడా తీసుకోలేదు. విడాకులు తీసుకోని వివాహిత స్త్రీ పురుషులు సహజీవనాన్ని కొనసాగించడం సామాజిక తప్పిదం. వాళ్ల శాసనోల్లంఘనం అక్కడితో ఆగలేదు. ప్రభుత్వ పత్రాలు వేటిల్లోనూ తాము సహజీవనం చేస్తున్నట్టు నమోదు చేసుకోలేదు. పెన్షన్ పత్రాల్లో నామినీగా చేర్చుకోలేదు. సదరు సహజీవన పురుషుని సమీప బంధువు పేరిట ఉన్న స్థలంలో ఈమె ఒక ఇల్లు కట్టారు. ఇంటి డాక్యుమెంట్స్‌ను తన పేరిట మార్పించుకోలేదు. భావోద్వేగాల ప్రేమ ఉన్నప్పుడు ఇవన్నీ అక్కరలేదు అనుకుని ఉండవచ్చు. కొన్నాళ్లకు ఆ సహజీవన పురుషుడు చనిపోయాడు. శవాన్ని అతని భార్యా పిల్లలు తీసుకునిపోయారు. శవాన్ని స్వాధీనం చేసుకోవడం అంటే.. ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్టే (మళ్ళీ మార్క్స్ గుర్తుకు వస్తున్నాడు). మరికొన్నాళ్లకు ఆ స్థల యజమాని వచ్చి ఇంటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ లేడీ లెక్చరర్ అన్నింటినీ కోల్పోయారు. విషాదం ఏమంటే ఆమె క్లెయిమ్ చేసుకోవడానికి కూడా ఏ ఒక్కటీ మిగలలేదు. నిబంధనోల్లంఘనల ఫలితం ఆమె ఆత్మహత్య. సామాజిక అంశాలను మాత్రమే పట్టించుకుని వ్యక్తిత్వ, మనస్తత్వ అంశాలను నిర్లక్ష్యం చేశాడని డ్యూర్కైమ్ మీద ఒక విమర్శ ఉంది. తరచి చూస్తే.. ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు, నైతికత మొదలైన వ్యక్తిత్వ, మనస్తత్వ అంశాలు కూడా ఆధునిక సమాజ ఉత్పత్తులే. భర్త వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని తెలిసిన ఏ భార్య అయినా ముందుగా భావోద్వేగంతో తీవ్ర అభ్యంతరం చెప్తుంది. ఆ వెనుక ఆమెకు తన భయానికి అసలు కారణం తెలుస్తుంది. తనదీ, తన పిల్లలది అనుకుంటున్న ఆస్తికి మరొకరు వాటాదారులుగా వస్తుంటే తాము నిరాశ్రయులమైపోతామనేది ఏ భార్యకయినా సమంజసమైన ఆందోళనే. భావోద్వేగాలకు మాత్రమే పరిమితమయ్యేవారు అక్కడే ఆగిపోతారు. కొంచెం లౌక్యం తెలిసినవారు దానికో ఆర్థిక పరిష్కారాన్ని వెతుకుతారు.

వివాహేతర సంబంధాల్లో పురుషులకు ఉన్నంత అనుకూలత స్త్రీలకు లేదు. అయితే, స్త్రీలు కొంచెం తెలివిని ఉపయోగించి పరిస్థితిని తమకు అనుకూలంగా కాకపోయినా, ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చు. 'కొత్తగా వచ్చే ఆమెకు భర్త ఆస్తిలో వాటా ఇవ్వరాదు, కొత్తామెతో పిల్లల్ని కనరాదు' వంటి కొన్ని షరతులు పెట్టి రెండు కుటుంబాలు అన్యోన్యంగానే కొనసాగిన సెలబ్రిటీల ఉదాహరణలు మన ముందు కొన్ని ఉన్నాయి. ఒక వివాహిత పురుషునితో సహజీవనం చేయాలనుకున్న స్త్రీ ముందుగా మొదటి భార్య నుంచి అతను విడాకులో, కనీసం నిరభ్యంతర పత్రమో పొందేలా జాగ్రత్తపడాలి. ఈ సంప్రదాయం కూడా ఇప్పుడు మన సమాజంలో ఉంది. విడాకులో, నిరభ్యంతర పత్రమో పొందడం వేరుబీ పొందుతామనే నమ్మకంతో ముందుగానే సహజీవనం మొదలు పెట్టేయడం వేరు. ఇలాంటి తప్పులు ఒక్కోసారి మరణానికి కూడా దారితీయవచ్చు. ఆర్థిక నియమాల ఆధారంగా ఇప్పుడు సమాజంలో సంక్లిష్ట కుటుంబాలు, మిశ్రమ కుటుంబాలు, సవతి కుటుంబాల పేరిట కొత్త దాంపత్య బంధాలు ఏర్పడుతున్నాయి. ఈ ధోరణి పెరుగుతోంది కూడా. ఇప్పటికీ చాలామంది దాంపత్యానికి ఉన్న ఆర్థిక పునాదిని గుర్తించక, నివారించదగ్గ ఇబ్బందుల్ని కూడా విస్మరించి కొత్త చిక్కులు కొని తెచ్చుకుంటున్నారు. 'ప్రేమ భావోద్వేగ అంశం' అన్నంత వరకు పేచీ లేదుగానీ, వివాహాన్ని భావోద్వేగానికి పరిమితం చేయడం కుదరదు. వివాహం ఒక వ్యవస్థ. వివాహ బంధంలోకి ప్రవేశించాలన్నా, అందులో నుంచి బయటికి రావాలన్నా కొన్ని నియమాలను పాటించాల్సి ఉంటుంది.

## అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్




**నవభారత్ సిద్దిపేట జూలై 03.**
గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..హుస్నాబాద్ నుండి కొత్తపల్లి 4 వరసల రహదారి నిర్మాణం పనులు ఆయా శాఖల అధికారులు వేగంగా పర్మిషన్ లు ఇవ్వాలని, టెండర్ విధానం పూర్తి చేసి రోడ్లు ఇరువైపుల చెట్లు నరకడం, తొలగించడం ఈ నెల చివరకల్ల పూర్తి చేయాలని, రోడ్డు పనులు మొదలవ్వాలని ప్రతి పని ఒక టైం ఫ్రేమ్ పెట్టుకుని పనిచేయాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అంతక్క పేట లో 220కెవి విద్యుత్ జంక్షన్ 10 ఎకరాల స్థల తహసిల్దార్ దగ్గర రెడీగా ఉందని ట్రాన్స్కో అధికారులు వెంటనే ఆయా అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లెల గడ్డ వద్ద శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల కు సంబంధించిన స్థల సేకరణ పూర్తీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని అనుమతులు రాగానే ఇంజనీరింగ్ అధికారులకు అందిస్తామని తెలిపారు. కొత్తచెరువు బండ్ డెవలప్మెంట్ కోసం ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వాలని తెలిపారు. రంగనాయక సాగర్ నుండి నీటిని అందించడం కోసం బస్వాపూర్, పోరెడ్డి పల్లి లో కాలువల భూ సేకరణ ప్రక్రియ అవార్డ్ స్టేజ్ పూర్తయిందని తెలిపారు. హుస్నాబాద్ నుండి జనగాం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణం ప్రపోజల్ స్టేజ్ లో ఉందనీ నాక్ సెంటర్ కోసం స్థల సేకరణ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ రింగ్ రోడ్డు ప్లానింగ్ చేసి మూలమలుపులు ఎక్కువగా లేకుండా వాహనదారులు సులభంగా వెళ్లేందుకు మ్యాపింగ్ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. హుస్నాబాద్ లో అర్టిఎ యూనిట్ ఆఫీస్ కోసం ల్యాండ్ అందించామని ప్రపోజల్ స్టేజ్ ఉందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో పి జి కోర్సెస్ ఏం.కామ్ కోర్సు 60 సీట్లు మజూరైయ్యాయని, ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయిన ఇల్లు గ్రౌండింగ్ కలవాలని ఏంపిడిఓ, మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. 150 పడకల ఆసుపత్రి, కోహెడ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంప్లెక్స్ నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సింగరాయకొండ ప్రాజెక్ట్ ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు అందించడం కోసం కాలువల భూ సేకరణ పనుల, స్పోర్ట్స్ స్టేడియం లో ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్, జిమ్ ప్రపోజల్ గూర్చి తదితర అభివృద్ధి కార్యక్రమాల గూర్చి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మూర్తి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాల గ్రామాన్ని సందర్శించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



**నవభారత్ సిద్దిపేట జూలై 03.**
రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని, సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని అవగాహన కల్పించడం జరిగింది.

## అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి

**చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.**
**గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.**
**నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.**
**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి.-త్రి టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్.**




**నవభారత్ సిద్దిపేట జూలై 03.**
పొన్నాల జిల్లా పరిషత్ హై స్కూల్‌లి విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట షీటీమ్ బృందం అవగాహన కల్పించారు.త్రి టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా గురువారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు. వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలన్నారు. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అంజలి, ఉపాధ్యాయులు, సిద్దిపేట ట్రాఫిక్ ఏఎస్ఐ ఉమేష్, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, శిరీష, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి

**పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ప్రోత్సాహాన్ని కలిగిస్తాయి.**
**పోలీస్ కమీషనర్ బి అనురాధ.**



**నవభారత్ సిద్దిపేట జూలై 03.**
ప్రమోషన్ పొందిన సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. పోలీస్ కమిషనర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది మన జిల్లాలో మనము ప్రజల గురించి పనిచేస్తున్నామని రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు. సీనియార్టీ ప్రకారం అందరికీ ప్రమోషన్స్ రావడం జరుగుతుందన్నారు. హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన వారి వివరాలు.
1 టి. రాజేశం, పోలీస్ స్టేషన్ తొగుట
2 యస్. ఉదయ్ కుమార్, పోలీస్ స్టేషన్ రాయపోల్.
3 కె. సుధాకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ టూ టౌన్.
4 వి. యేసు స్వామి, ఎస్బి సిద్దిపేట్.
5 కె. రవిరాజు, పోలీస్ స్టేషన్ సిద్దిపేట రూరల్.
6 యాదయ్య, సిసిఎస్ సిద్దిపేట.
7 కె. అంజిరెడ్డి, పోలీస్ స్టేషన్ దుబ్బాక.

## దుబ్బాకకు బస్సులు కావాలె

**టీజీఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు విజ్ఞప్తి చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.**



**నవభారత్ దుబ్బాక జూలై 03.**
చాలీ చాలని బస్సులతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని, దుబ్బాక బస్ డిపో కు అదనంగా బస్సులు అందించి అభివృద్ధి కి తొడ్పాటు అందించాలని టీజీఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ భవన్ లో టీజీఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీసజ్జనార్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుబ్బాక డిపో కు10 బస్సులతో పాటు పలు అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం

**పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి.**



**నవభారత్ తొగుట జూలై 03.**
తొగుటమండలం పరిధిలోని బండారుపల్లి గ్రామం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ తొగుట మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక
శుక్రవారం 04 జూలై 2025

# భారత స్వాతంత్ర్య పోరాటంలో అజేయుడు.. అల్లూరి సీతారామరాజు

– డాక్టర్ దాసి నాగరాజు



**కుత్బుల్లాపూర్, నవభారత్, జూలై 03:** భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు అమరమైన స్థానం పొందారని అని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులతో కలిసి గర్జించిన ఈ మహానాయకుడి జయంతిని ప్రతి ఏడాది జూలై 4వ తేదీన ఘనంగా జరుపుకుంటాం. ఆయన గొప్పతనం, త్యాగం, ధైర్యసాహసాలు తరతరాలకు స్ఫూర్తిదాయకం. అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా పండ్రంగి గ్రామంలో జన్మించారని, చిన్నప్పటి నుంచే దేశభక్తి భావన, ధర్మనిష్ఠ ఆయనలో అలవడినవన్నారు. కొంతకాలం చదువు అనంతరం ఆయన పర్యటనల ద్వారా ప్రజల సమస్యలు, బ్రిటిష్ పాలన కీడు గురించి తెలుసుకున్నారు. 1922–1924 మధ్యకాలంలో అల్లూరి రంపా తిరుగుబాటుకు నాయకత్వం వహించారని, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లో గిరిజనులపై బ్రిటిష్ వారు అమలుచేస్తున్న అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. బ్రిటిష్ పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని, ప్రజల హక్కుల కోసం ఆయుధం ఎత్తిన యోధు డిగా నిలిచారు. గిరిజనుల మనసుల్లో ఆయన "మన్యం వీర ుడు"గా నిలిచిపో యారని, ప్రజల కోసం పోరాడిన ధైర్య వంతుడు, త్యాగానికి నిదర్శనమైన మహానాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో నిలిచారు. బ్రిటిష్ పాలకులకు ముప్పుగా మారిన ఆయనను అడ్డుకోవడం వారికి సాధ్యం కాలేకపోయింది. చివరికి 1924 జూలై 7న మకపా గ్రామం వద్ద ఆయనను కుట్ర పూరితంగా మోసం చేసి బ్రిటిష్ సైన్యం హత్యచేసింది. ఆయన జీవితం దేశభక్తికి, నిర్భయతకు ప్రతీక. భారత స్వాతంత్ర్యానికి ఆయన చేసిన త్యాగాన్ని చరిత్ర ఎప్పటికీ మరిచిపోదు. భారత ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం కొన్ని పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం, విజయవాడలో అల్లూరి స్మారక మందిరం నిర్మించడం వంటి కార్యక్రమాలు చేపట్టింది. 2022లో ఆయన 125వ జయంతిని గుర్తుగా భారత ప్రభుత్వం ప్రత్యేక వేడుకలు నిర్వహించింది.



అల్లూరి సీతారామరాజు చూపిన మార్గం మనకు ఎంతో ప్రేరణనిస్తుందని, దేశ స్వాత ంత్ర్యం కోసం జీవితాన్ని అర్పించిన ఈ మహానాయకుడి జయంతిని మనం దేశభక్తితో, గర్వంతో జరుపుకోవాలని డాక్టర్ దాసి నాగరాజు సూచించారు. యువతలో దేశసేవ స్ఫూర్తిని రగిలించే వీరుడు అల్లూరి... భారత మాత సేవకు అంకితమైన అజేయ వీరుడు మన అల్లూరి సీతారామరాజు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారికి శతకోటీ వందనాలు!... భారత్ మాతాకీ జై!... జై అల్లూరి!...

## పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ సామగ్రి అందజేసిన జమాల్ ఖాన్




**(చింతూరు,నవభారత్,జూలై 3)**

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసిటి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్, గురువారం మండలంలోని ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లివాగు గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల (సెడ్డు) నిర్మాణం కోసం అవసరమైన ఇనుప గొట్టాలు, సిమెంట్ రేకులను అందించారు. సంభందిత పాఠశాలకు పక్కా భవనం లేకపోవటంతో, గిరిజన విద్యార్థులు ఎండకు,వర్షానికి ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాల ఉపాధ్యాయులు సవలం.చైతన్య జమాల్ ఖాన్ కు దృష్టికి తీసుకొని వచ్చారు. విద్యార్థుల కోసం సెడ్డు నిర్మాణానికి గాను సహాకారం అందించాలని కోరారు. గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం, ఉపాధ్యాయుడి కోరిక మేరకు స్పందించిన జమల్ ఖాన్, అందుకు అవసరమైన సామాగ్రిని అందజేసి, తనలోని దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎండి.జహంగీర్, వి.ఆర్.పురం మాజీ జడ్.పి.టి.సి సభ్యులు, ఆ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల.రామారావు, మామిడి.రమణ, చింతూరు మాజీ సర్పంచ్ సోడె.శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు పి.సాల్మన్ రాజు, జెకెసిటి ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వహీద్, ఎండి.అబ్రార్ ఖాన్, మహబూబ్ పాషా, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

-సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి



**నవభారత్ భద్రాచలం**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను వేగవంతంగా చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఐఎం 13వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసీ కాలనీలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీ కాలనీలో పేరుకుపోయిన చెత్త ,చెదారం సైడ్ డ్రైనేజీల సమస్యలపై స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎంపీ నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపైకి మురుగునీరు చేరుతుందని అన్నారు. నివాస గృహాల మధ్య పిచ్చి చెట్లు పెరిగి అరణ్యాన్ని తలపిస్తూ విషపాములు పురుగులు సంచరిస్తున్నాయని. రోడ్ల మీదికి వచ్చి చేరుతున్న మురుగు నీటిలో దోమలు శరవిహారం చేస్తూ డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూములలో సైతం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ నీరు మొత్తం ఏఎంసి కాలనీకి వచ్చి చేరి స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. పంచాయతీ అధికారులు పట్టణవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జ్యోతి, అల్లాడి సత్యవతి, చిట్టిబాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 04న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలి

-కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయండి,- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా.ఎ.చంద్రశేఖర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి(నవభారత్) జూలై 3..**

జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమేళనం నిర్వహిచబడుతుంది.ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో "మాజీ మంత్రి డా??చంద్రశేఖర్ సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేసి ఈ బహిరంగ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రవ ంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ రామలింగారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి మాక్సూద్ అహ్మద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ సామెల్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి రచన్న తదితరులు పాల్గొన్నారు...

## కమలాపూర్ లో వ్యక్తి దారుణ హత్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి(నవభారత్) జులై 3...**



నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట వ్యక్తి దారుణ హత్య కు గురైన సంఘటన పెద్ద శంకరంపేట మండలము కమలాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.. గ్రామస్తులు. పోలీసుల కథనం ప్రకారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్, (45) ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంటి ఆరుబయట నిద్రించగా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తోట సుధాకర్ పై దాడి చేయడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయమే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అల్లాదుర్గం సీఐ రేణుక పెద్ద శంకరంపేట. అల్లాదుర్గం ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి. శంకర్ స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. జాగిలాలు. క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య ఇటీవలే మరణించగా ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు...

## ఐటీఐ కళాశాల నిర్మాణంపై అఖిలపక్షాల డిమాండ్

- రహదారి పక్కనే కళాశాల నిర్మించాలంటూ వినతి.
-మంత్రి పొంగులేటిని కలిసిన నాయకులు.



**పాలేరు జూలై 3 (నవభారత్)**

తిరుమలాయపాలెం మండలానికి మంజూరైన రూ.45 కోట్ల విలువైన ఐటీఐ కళాశాల ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారి పక్కనే ప్రభుత్వ భూమిలోనే నిర్మించాలంటూ అఖిలపక్షాల నేతలు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఖమ్మం శివారులోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన నేతలు... రహదారి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 254లోని సుమారు 9ఎకరాలు 11గుంటల ప్రభుత్వ భూమినే ఈ కళాశాల కోసం అనుకూలమని అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు రవాణా సౌకర్యం, ఉపాధ్యాయులకు సులభమైన వసతి,ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు."రోడ్డు పక్కనే కళాశాల నిర్మించాలని మేము కూడా భావిస్తున్నాం.అదే స్థలంలో నిర్మాణం చేపడతాం" అని మంత్రి హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు.ఈ సందర్భంగా బీఎస్పీ పాలేరు అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్, కార్యదర్శి కొమ్ము పూలే, భీఆర్ఎస్ మండల నేతలు గుగ్గిల అశోక్,గద్దల మన్మధరావు,ఎంఎస్పీ–ఎంఆర్పీఎస్ నాయకులు పగిడిపల్లి బాబు,వంగూరి మధు, డీఎస్పీ నుంచి కొమ్ము నితీష్ మహారాజ్,నేలమర్రి యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాపై స్పందించని ఎంఈఓ

-ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి
-ఫీజుల దోపిడిని అరికట్టాలని ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు

**నర్సంపేట నవభారత్ జూలై 4**

**ఈదుల కృష్ణ**




ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి , ఫీజుల దోపిడీ కొనసాగిస్తున్న , అనుమతి లేకుండా పుస్తకాలు అమ్ముతున్న స్థానిక ఎంఈఓ ఏమాత్రం పట్టించుకోవడంలేదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ( ఏ ఐ ఎఫ్ డి ఎస్) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . 3 –7– 2025 రోజున ప్రైవేట్ పాఠశాలల ఆర్థిక దోపిడిని అరికట్టాలని కోరుతూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూనర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ , ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ఇక్కడ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎంఈఓ కు అనేక మార్లు ఈ దోపిడి పై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు .తక్షణమే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ,ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల తో కుమ్మక్కైన నర్సంపేట ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు . లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లపల్లి రాకేష్ పాల్గొన్నారు .

## ఆడబిడ్డను అక్కున చేర్చుకుని అభయాస్త్రం అందించిన కృష్ణా, అర్జునులు

-ఎమ్ పీ. రఘురాం రెడ్డి మంత్రి. పొంగులేటి. శ్రీనివాసరెడ్డి .



**పాలేరు జులై 3 (నవభారత్)**

కూసుమంచి మండలంలోని ధర్మాతండాలో మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నది. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి మీ కూతురుకి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని మీ కుటుంబ భాద్యత మేము చూసుకుంటామని హామీ ఇచ్చారు.

## మహిళలు స్వయం శక్తితో ఆర్థిక ప్రగతి సాధించాలి : జమాల్ ఖాన్



**(చింతూరు,నవభారత్,జూలై 3)**

మహిళలు పురుషులతో సమానంగా వ్యాపార రంగాల్లో స్వయం శక్తితో ఎదగాలని, తద్వారా ఆర్థిక ప్రగతి సాధించాలని, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసిటి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఆకాంక్షించారు. గురువారం మండలంలోని నర్సింగపేట గ్రామంలో తెలుగుదేశం మహిళా నాయకురాలు దుర్గ కుట్టు మిషన్, కిరాణా దుకాణాన్ని జమాల్ ఖాన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎండి.జంహాంగీర్, ఆ పార్టీ మండల నాయకులు సాల్మానరాజు, జాని, దుర్గ, నాగేశ్వరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు తీరనున్న ప్రయాణ ఇబ్బందులు

– ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.

**నర్సంపేట నవభారత్ జూలై 4 ఈదుల కృష్ణ**





నేడు నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి మండలాలలో పలు రోడ్లకు,వంతెనలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనగా నిర్మించనున్న రోడ్లు,వంతెనలతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.మహేశ్వరం నుండి కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద 3 కోట్ల 20 లక్షలతో వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన మరియు గురిజాల నుండి కోనాపురం వరకు రూ.3 కోట్ల 10 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఎన్.హెచ్ 365 రోడ్డు నుండి అడ్డబాట తండా వరకు రూ.1 కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. R&B రోడ్డు నుండి చింతగడ్డ తండా వరకు రూ.60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఇటికాలపల్లి ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి మేడిపల్లి వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. రుద్రగూడెం నుండి గుండ్లపహాడ్ వయా గాంధీ నగర్ వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

# కడసారి చూపూ దక్కని ఘోరం!





**- మూడు రోజులైనా ఆచూకీ లభించని పది మంది**
**-మంటలకు కాలి బూడిదైనట్లు అంచనా.. ఏమాత్రం గుర్తుపట్టలేని స్థితిలో మరో 20 మృతదేహాలు**
**-డీఎన్ఏ విశ్లేషణలో జాప్యం..**
**-మార్చురీ వద్ద కుటుంబ సభ్యుల పడిగాపులు. ప్రాణాపాయ స్థితిలో ఆరుగురు**
**-వర్షంతో సహాయ చర్యలకు ఆటంకం.. ఘటనపై నిపుణుల కమిటీ.. నెల రోజుల్లో నివేదికకు ఆదేశం**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి(నవభారత్) జూలై 3 ...**
సిగాచి పరిశ్రమ దుర్ఘటనలో ఆత్మీయులను కోల్పోయిన వారికి కడసారి చూపూ దక్కని వేదన వర్ణనాతీతంగా మారింది. గల్లంతైన వారిలో పది మంది ఆచూకీ దొరకని పరిస్థితి నెలకొంది. ప్లాంటులోని డ్రయర్‌కు సమీపంలో పనిచేస్తున్న ఆ పది మంది మంటల ఉధృతితోపాటు రసాయనాల ప్రభావంతో ఎముకలు సైతం బూడిదైపోయి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక పూర్తిగా కాలిపోయి మాంసపు ముద్దలుగా మారిన మరో 20 మందికిపైగా మృతదేహాల గుర్తింపులోనూ జాప్యం జరుగుతోంది. ప్రమాదం జరిగి మూడు రోజులైనా తమవారి జాడ లేక.. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆచూకీ చెప్పాలంటూ బుధవారం పరిశ్రమ వద్ద ఆందోళనకు దిగారు. మృతులు, గల్లంతైన వారి విషయంలో ప్రభుత్వం, కంపెనీ ప్రతినిధులు ఒక్కో లెక్క చెబుతుండటం గందరగోళానికి దారితీస్తోంది.

**ప్రత్యేకంగా గాలింపు చేపట్టినా..**
ప్రమాదంలో ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం బుధవారం ఘటనా స్థలిలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలు.. శిథిలాల్లో గాలించాయి. అదనపు వాహనాలను, పరికరాలను తెప్పించి సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను టిప్పర్లతో ఖాళీ ప్రదేశాలకు తరలించి, మృతదేహాల అవశేషాల కోసం వెతుకుతున్నట్టు తెలిసింది. బుధవారం ఒకరి చెయ్యి బయటపడగా మార్చురీకి తరలించారు. మంగళవారం రాత్రి నుంచీ కురుస్తున్న వర్షంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

**మరణాలపై తికమక..**
మంగళవారం ఉదయం మృతుల సంఖ్య 36కు చేరిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదే రోజు సాయంత్రం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఘటనా స్థలిని పరిశీలించారు. 46 మంది వరకు చనిపోయినట్టు అధికారుల ద్వారా తెలిసిందని చెప్పారు. బుధవారం ఉదయం సిగాచి పరిశ్రమ యాజమాన్యం 40 మంది మృతిచెందారని ప్రకటించింది. రాత్రి సంగారెడ్డి కలెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో మృతుల సంఖ్య 38 అని ఉంది. మరోవైపు పోస్టుమార్టం గదికి 45కు పైగా మృతదేహాల నమూనాలు వచ్చినట్టు చర్చ జరుగుతోంది. కాగా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో పదిమంది పరిస్థితి విషమంగా ఉందని, అందులోనూ ఆరుగురు వెంటిలేటర్లపై ఉన్నారని సమాచారం. మరో ఆరుగురి శరీరాలు 70శాతానికి పైగా కాలిపోయాయని, వారిని మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆస్పత్రులకు తరలించాలని వారి బంధువులు కోరుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. వేటుకు రంగం సిద్ధం!**
సిగాచి పరిశ్రమ నిర్వహణ తీరు, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో కర్మాగారశాఖ, బాయిలర్స్ విభాగం, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. బాధ్యులపై వేటు వేయడానికి ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, సిగాచి దుర్ఘటనలో మృతిచెందిన తమ రాష్ట్ర కార్మికులు, క్షతగాత్రుల కోసం ఒడిశా అధికారుల బృందం బుధవారం పాశమైలారం చేరుకుంది.

**ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీ**
సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు ఘటనపై అధ్యయనం కోసం ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో భారత రసాయన సాంకేతిక సంస్థ (ఐఐసీటీ)కి చెందిన శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన విభాగం (సీఎస్ఐఆర్) శాస్త్రవేత్తలు డాక్టర్ బి.వెంకటేశ్వరరావు చైర్మన్‌గా, సభ్యులుగా టి.ప్రతాపకుమార్, సూర్యనారాయణ, సంతోష్ గుజే ఉన్నారు. పరిశ్రమలో ప్రమాదానికి కారణాలు, భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా? లోపాలు ఏమైనా ఉన్నాయా? యాజమాన్యం నిర్లక్ష్యం ఉందా అన్న అంశాలను పరిశీలించి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై సిఫార్సులు చేయాలని సూచించింది. మరోవైపు ఈ దుర్ఘటనపై సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో విడుదల చేసింది. ఈ కమిటీ గురు, శుక్రవారాల్లో విచారణ చేపట్టనుందని అధికారులు తెలిపారు. సిగాచి పరిశ్రమలో 40 మందికిపైగా మృతి చెందడం, చాలా మంది గాయపడిన నేపథ్యంలో 30కిపైగా అంబులెన్సులను అధికారులు సిద్ధంగా ఉంచారు. మృతదేహాలను, క్షతగాత్రులను ఆ వాహనాల్లో స్వస్థలాలకు తరలిస్తున్నారు. మూడు రోజులుగా తాము ఇక్కడే ఉంటున్నామని, ఇంత దారుణ ప్రమాదాన్ని మొదటిసారిగా చూశామని అంబులెన్సుల డ్రైవర్లు చెప్పారు.

**వైస్ ప్రెసిడెంట్, డీజీఎం మృతదేహాల గుర్తింపు**
పేలుడులో దుర్మరణం పాలైన సిగాచి పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్, డీజీఎం ప్రవీణ్‌కుమార్‌ల మృతదేహాలను డీఎన్ఏ విశ్లేషణ ఆధారంగా బుధవారం గుర్తించారు. ఇలంగోవన్ మృతదేహాన్ని ఆయన సోదరుడు సుందరానికి అప్పగించి, చెన్నైకి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక ఏపీలోని వైజాగ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ రెండేళ్లుగా సిగాచి పరిశ్రమలో డీజీఎంగా పనిచేస్తూ.. కుటుంబంతో కలసి అశోక్‌నగర్ లో నివాసం ఉంటున్నారు. ప్రమాదం జరిగిన రోజు నుంచీ ఆయన ఆచూకీ లేకపోవడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. డీఎన్ఏ విశ్లేషణలో బుధవారం ప్రవీణ్ మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**డీఎన్ఏ నివేదికల కోసం ఎదురుచూస్తూ**
కాలిపోయిన మృతదేహాల డీఎన్ఏ విశ్లేషణ నివేదికల కోసం వారి కుటుంబ సభ్యులు, ఆప్తులు కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు. డీఎన్ఏ శాంపిళ్లు సరిపోలిన వారి కుటుంబాలకు మృతదేహాలను అప్పగిస్తున్నారు. బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున తక్షణ నగదు సాయం అందజేసి, మృతదేహాలను స్వస్థలాలకు చేర్చేందుకు అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నారు. పొరుగు రాష్ట్రాలకు వెళ్లలేక ఇక్కడే అంత్యక్రియలు చేపడతామన్న వారికి జీహెచ్ఎంసీ ఆయా స్మశాన వాటికల్లో ఏర్పాట్లు చేస్తోంది. అయితే డీఎన్ఏ విశ్లేషణ నివేదికలు అందడంలో జాప్యంతో మృతుల కుటుంబ సభ్యుల వేదనకు అంతే లేకుండా పోయింది.

**ఒక్కగానొక్క కొడుకు కనిపించడం లేదంటూ..**
తమ ఒక్కగానొక్క కొడుకు ఫ్యాక్టరీలో పనికోసం వచ్చి ఆచూకీ లేకుండా పోయాడంటూ శివ్‌జీ అనే కార్మికుడి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఫ్యాక్టరీ వద్ద, ప్రైవేట్ ఆస్పత్రుల్లో, ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో చూస్తూనే ఉన్నామని, ఎక్కడా జాడ లేదని చెబుతున్నారు. శిథిలాలు తొలగిస్తే కడసారి తమ కొడుకును చూసుకుంటామంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. శివ్‌జీకి భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు.

**నా పిల్లలకు ఏం చెప్పాలి?**
"అమ్మా నాన్నెప్పుడు వస్తాడు, డ్యూటీ నుంచి ఇంకా రాలేదంటి అని పిల్లలు అడుగుతుంటే ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదు.." అని ప్రమాదంలో ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుడు ప్రశాంత్ మహాపాత్ర భార్య సోనాలి ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆస్పత్రుల్లో చూశామని, డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలు ఇచ్చామని చెప్పారు. పొట్టచేత పట్టుకుని ఒడిశా నుంచి వలస వచ్చామని, నా భర్త లేకుండా పిల్లలతో భవిష్యత్తును ఊహించుకుంటేనే భయం వేస్తోందంటూ ఆమె కన్నీరుమున్నీరు అవుతున్నారు.

**స్టోర్‌లో ఉండడంతోనే బతికిపోయాం**
యశ్వంత్‌కుమార్, ఏపీబిరియాక్టర్లు ఉన్న ఫ్యాక్టరీలోనే స్టోర్ విభాగం ఉందని, అక్కడి నుంచి కంపెనీలోకి వెళ్లేముందే అగ్నిప్రమాదం జరిగిందని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏపీకి చెందిన యశ్వంత్‌కుమార్ తెలిపారు.

స్వల్ప వ్యవధిలోనే బిల్డింగ్‌లోని మొదటి అంతస్తు ప్రహరీ నుంచి కింది దూకామని చెప్పారు. తాము స్టోర్ విభాగంలో ఉండడం, సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడం వల్లే బతికి బయటపడ్డామని పేర్కొన్నారు. గత పదేళ్లుగా సంస్థలో పనిచేస్తున్నానని, ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగలేదని మరో క్షతగాత్రుడు సంజయ్ కుమార్ తెలిపారు. ఆ రోజు పెద్ద శబ్దం వచ్చిందని, మంటలు రావడంతో అందరం అరుచుకుంటూ పరుగు పెట్టామని వివరించారు.

# నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**-సిటిజెన్ ఫంక్షన్ లో నిర్వహించడం జరిగింది**
**-ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట నవభారత్ జులై 4 ఈదుల కృష్ణ**
బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా, చంద్రాయపల్లి, గురజాల గ్రామాల నుంచి పలు కుటుంబాలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ సమక్షంలో చేరిక. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో బ్రిడ్జిలు, చెక్ డ్యాంలు ,బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నా గెలిచినా ఎమ్మెల్యే... నేను తెచ్చిన జీవో లు దొంగ జీవోలు అన్న ఎమ్మెల్యే నేడు అదే నిధులతో రోడ్లు వేసి ప్రారంభోత్సవాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారని హడావుడిగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు...ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు...శిలాఫలకాలు, జీవోలు, ఏజెన్సీ పేరు లేకుండానే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయాల్సిన అవసరం ఏముందో చెప్పాలి...అభివృద్ధి అంటే లాభం వచ్చే రోడ్ల పనులు మాత్రమే చేయడం కాదు



అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు ఇతర పనులను కూడా పూర్తి చేయాలి... తండాలకు గ్రామపంచాయతీలకు నేను తీసుకువచ్చిన రోడ్లను రద్దు చేసిన ఎమ్మెల్యే వాటి పనులను వెంటనే ప్రారంభించాలి..గోదావరి నీటిని మాదన్నపేట చెరువుతో అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతుల ,వ్యవసాయ అభివృద్ధికి పనిచేసినా.. పేద ప్రజల వైద్యం, విద్యా కోసం, మెడికల్ కళాశాలను,జిల్లా హాస్పిటల్, తీసుకువచ్చిన నేను దాన్ని కాపాడుకునే దిక్కు లేకుండా పోయింది..మెడికల్ కళాశాలలో ఉద్యోగాల పేరుతో దందాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.. రైతులకు ,మహిళలకు, వృద్ధులకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించి నాకే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలి.. గత ఎన్నికల్లో నాకోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను నాయకున్నీ రానున్న ఎన్నికల్లో గెలిపించే పూర్తి బాధ్యత నాది.. నేను తీసుకువచ్చిన స్పెషల్



ఎస్డిఎఫ్ నిధుల తో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకం, మహిళా సంఘ భవనాలు, కమ్యూనిటీ హాల్స్ ,గ్రామపంచాయతీ భవనాలు ,సెంట్రల్ లైటింగ్,మాజిద్, చర్చి,దేవాలయాల పనులను కూడా పూర్తి చేయాలి .. కక్షపూరితంగా మెజార్ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి... గ్రామాలలో మహిళలు,వృద్ధులు, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు డు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన APP గారిని సన్మానించిన బార్ అసోసియేషన్



**నవభారత్ సిద్ధిపేట నియోజకవర్గ ప్రతినిధి జులై 03**
ఈరోజు సిద్ధిపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన తోర్నాల గ్రామానికి చెందిన చింతమడక కనకయ్య గారిని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా నూతన APP కనకయ్య గారు మాట్లాడుతూ నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు మరియు సిద్ధిపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల జనార్దన్ రెడ్డి మరియు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవన్ రెడ్డి గారికి మరియు అధికార,అనధికారులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అన్నారు అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లా న్యాయస్థాన పరిధిలో ఉన్న కోర్టులకు సామాజిక న్యాయ సూత్రానికీ అనుగుణంగా ఈ-ఎంపిక జరిగిందని ప్రభుత్వానికి మరియు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాటికొండ రమేష్ గారు మరియు సీనియర్ న్యాయవాదులు సాయిబాబా,వెంకటేశ్వర్ రావు,మణి,శివాజీ,పవన్,లక్ష్మి నారాయణ,కర్రోళ్ల రవిబాబు,ఖమ్మంపల్లి యాదగిరి,గుండ్ర రమేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో వైద్య శిబిరం. డాక్టర్ సుమలత



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జులై 3:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు పరిధిలోగలఏటూరునాగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆకులవారి ఘణపూరం గిరిజన బాలికల ఆశ్రమ హై స్కూల్ ను సందర్శించడం జరిగిందని రోహీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సులత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలలో వైద్య శిబిరాలు నిర్వహించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగిందని,తదనంతరం స్టోర్ రూమ్, వంటగది పాఠశాల యొక్క పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచండి అని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ సూపర్వైజర్ గంగమ్మ, పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం భాగ్యమ్మ, స్వరూప ఆశా పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-వసతుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**-మేడారంలో చేపట్టే పనులను శాశ్వతంగా నిలిచేలా ఉండాలి.**
**-పక్క ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి.**
**-కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్ నివేదిక సమర్పించాలి.**
**-రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్.**



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జులై 3:**
రెండేళ్లకోసారి జరిగే మేడారం మహా జాతర సందర్భంగా చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచేలా పనులను పూర్తి చేయాలని, ప్రతి జాతరకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నమని తెలంగాణ ఎండోమెంట్ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అడ్వైజర్ గోవిందహరి లతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర, 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సౌకర్యాల ఏర్పాటు కొరకు స్టూడియో వన్ ఆర్కిటెక్టర్ రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలన, పూజారులు, అధికారులతో చర్చించుటకు సమావేశ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పక్క ప్రణాళిక తో రూపొందించాలని అన్నారు. కోటిన్నర భక్తులు హాజరయ్యే ఈ నాలుగు రోజుల జాతరకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు. ప్రతి జాతరకు కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నమని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.అంతుముందు జంపన్న వాగు, చిలుకలగుట్ట, కన్నెపల్లి లోని సారలమ్మ దేవాలయం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎండోమెంట్ అడ్వైజర్ గోవిందా హరి తో కలిసి మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోగా సమ్మక్క సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంత రావు, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, పూజారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు విద్యార్థుల హాజరు ఆన్ లైన్ లో పూర్తి చేయాలి

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి(నవభారత్) జులై 3..**
సదాశివపేట మండలం గురువారం సదాశివపేట మండలంలోని ముభారక్ పూర్(బి) మరియు నాగ్సాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ముబారక్ పూర్(బి) పాఠశాలలో విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా తెలుగు మరియు ఇంగ్లీష్ చదివించి, వ్రాయించడం జరిగిందని, నాగ్సాన్ పల్లి పాఠశాలలో గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని విద్యార్థులు చక్కగా సులభంగా చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. మన మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థుల యొక్క హాజరు ఆన్ లైన్ ఉదయం మే పూర్తి చేయాలని, ఎంతమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారో కూడా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు మమత, రాంరెడ్డి సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు...

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల పంపిణి



**(చింతూరు,నవభారత్, జూలై 3)**
కూనవరం మండలం, పెద్ద ఆర్కుర్ సచివాలయంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, సబ్సిడి పై స్థానిక సర్పంచ్ మడకం.నాగమణి, ఎంపిటిసి అమ్మాజి చేతుల మీదుగా, రైతులకు విత్తనాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు గ్రామ పెద్దలు మరియు అగ్రికల్చర్ స్టాప్ సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కొరకై వాహనాలు కావలెను.పిఓ

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జులై 3:**
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం,ములుగు జిల్లా పరిధిలో పలు అభివృద్ధి పనుల కొరకై వాహనాలు కావలెనని ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఇందుకు సంబందించి ఆసక్తి గల గిరిజన ఏజెన్సీలు ఐటిడిఏ ఏటూరునాగారం వారితో ఎంప్యానెల్మెంట్ చేసుకోవడానికి దరఖాస్తు లు ఆహ్వానించనైనదన్నారు. దరఖాస్తు ఫారములు ఐటి డిఏ ఏటూరునాగారం నందు తేది: 04.07.2025, మధ్యాహ్నం 3.00 గంటల నుండి 08.07.2025, సాయంత్రం 5:00 గంటల వరకు లభించును. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తేది: 10.07.2025సాయంత్రం 5:00 గంటల లోపు ఐటి డిఏ ఏటూరునాగారం నందుసమర్పించవలెనని తెలిపారు. దీని పైన సమయానుసారం మార్పులు చేయడానికి, షరతులు విధించడానికి, ఎలాంటి కారణాలు లేకుండా తగిన నిర్ణయం తీసుకోవడానికి ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్,కు పూర్తి అధికారాలు ఉండునని పేర్కొన్నారు. (వివరాల కోసం ఫోన్ నెంబర్ %-% 8374210939 (డిఏఓ పి.శివ ప్రసాద్ ) ను సంప్రదించగలరన్నారు.

# మున్సిపల్ నిబంధనలు లెక్కచేయని ప్రభుత్వ ఉద్యోగి..!

**– ఆయనకు సహకరిస్తున్న నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు -స్టిల్ట్+2 అనుమతులతో ఏకంగా స్టిల్ట్ +4 + పెంట్ హౌజ్ భవన నిర్మాణం..?**

**– సింహపురి కాలనీలో అనుమతులు లేకుండా అక్రమ భవన నిర్మాణం -కూల్చివేతల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్న నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు**

**కుత్బుల్లాపూర్, నవభారత్, జూలై 03:** ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి మున్సిపల్ నిబంధనలను ఏ మాత్రం లెక్క చేయకుండా ఓ భవన నిర్మాణాన్ని దర్జాగా కొనసాగిస్తున్నా అడ్డుకోవాల్సిన నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పరోక్షంగా సదరు ఉద్యోగికి సహకరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ సింహపురి కాలనీలో ఓ ప్రభుత్వ ఉద్యోగి స్టిల్ట్ ప్లస్ 2కు అనుమతులు పొంది ఏకంగా స్టిల్ట్ ప్లస్ 4 ప్లస్ పెంట్ హౌజ్ భవన నిర్మాణం అక్రమంగా కొనసాగిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రగతినగర్‌లో అక్రమ భవన నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, మున్సిపల్ నిబంధనలు పాటించకుండా సరైన అనుమతులు లేకుండా దర్జాగా 4 ప్లస్ పెంట్ హౌజ్ భవన నిర్మాణం జరుగుతుంది. గత కొన్ని నెలలుగా ప్రగతినగర్ లో అక్రమ భవన నిర్మాణాలపై పత్రికల్లో కథనాలు, ఫిర్యాదులు వచ్చినా కూడా నిజాంపేట్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల్లో ఏ మాత్రం చలనం లేకుండా పోయిందని పెద్ద ఎత్తున విమర్శిస్తున్నారు. ఫిర్యాదులపై ఎవరైనా ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటూ అక్రమ భవన నిర్మాణదారులకు మద్దతు తెలుపుతున్నారని వాపోతున్నారు. ప్రమాదకరస్థాయిలో అనుమతులకు మించి భవన నిర్మాణాలు కొనసాగుతుంటే ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదని, అక్రమ భవన నిర్మాణదారుల నుండి మున్సిపల్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నాయని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. తాజాగా ప్రగతినగర్ సమీపంలోని సింహపురి కాలనీ సర్వేనెంబర్ 149 ప్లాట్ నెంబర్ 96లో నిజాంపేట్ మున్సిపల్ అనుమతులకు మించి స్టిల్ట్ ప్లస్ 4 ప్లస్ పెంట్ హౌజ్ నిర్మాణం దర్జాగా కొనసాగిస్తున్నా.. నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. గతంలో సింహపురి కాలనీలో పలువురి ఫిర్యాదుల మేరకు ఓ భవన నిర్మాణంపై కూల్చివేతలకు పూనుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.. దీనికి సమీపంలో ఉన్న భవన నిర్మాణం కూడా అనుమతులకు మించి కొనసాగుతుంటే ఆ భవనంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అక్రమ భవన నిర్మాణాల కూల్చివేతల్లో నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ చట్టాలు కేవలం కొందరికి మాత్రమే అమలు చేస్తున్నారని, ముడుపులు ఇచ్చే వారికి చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని ప్రగతినగర్ వాసులు మండిపడుతున్నారు.



# ఏజెన్సీలో దోమల మందు పిచికారీ



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జులై 3:** కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యాధికారి డాక్టర్ అభినవ్ గారి ఆధ్వర్యంలో ఆరోగ్య ఉప కేంద్రాలు కన్నాయిగూడెం, రాజన్నపేట, సర్వాయి ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల లో దోమల మందు పిచికారి చేయడం జరిగింది ఇంటింటి సర్వే చేయడం మరియు డ్రై డే కార్యక్రమాలు చేయడం జరిగింది ఇందులో డాక్టర్ అన్మిష, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, లక్ష్మణ్ గ్రామాలలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

---

**నీర్నేముల పాల సంఘం చైర్మన్ గా సిపిఎం అభ్యర్థి ఏభూషి పద్మ భాషయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నా ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను పాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు లాభాల బాటలో నడిపిస్తానని తెలిపారు -రామన్నపేట జూలై 3 నవభారత్**



---

# జులై 5 న జూలూరుపాడు లో జరిగే ఏఐవైఎఫ్ జిల్లా 2 వ మహాసభను జయప్రదం చేయండి

**– ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా.**



**నవభారత్ కొత్తగూడెం జులై 03** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ జూలూరుపాడు లో ఈ నెల జూలై 5 న జరిగే మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించి ప్రచారం నిర్వహించిన జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 1959 మే 3 న ఆవిర్భవించిందని దేశం కోసం ప్రాణాలర్పన చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలను ముందుకు కొనసాగుతుందన్నారు.

ఈ మహాసభల్లో ప్రధాన డిమాండ్లు :

1) జిల్లాలో పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని.
2) నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 5000 /-రూపాయలు తక్షణమే ఇవ్వాలని.
3) డ్రగ్స్ మత్తు పదార్థాలు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని.
4) రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని.

తదితర డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని తయారు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖయ్యూమ్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు గోపి, దిలీప్, భానోత్ శ్రీను, రసూల్, జావిద్, రవి,ఉదయ్, వెంకట్, రోహిత్, శ్రీకాంత్, హరీష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కూడా ప్రైవేట్ విద్యను పొందాలి

**అభ్యర్థులతో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ తీసుకువచ్చింది : కలెక్టర్ కె హైమావతి.**



**నవభారత్ సిద్దిపేట జులై 03.** గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా ఎంపికై విద్యార్థులను చేర్పించుకున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కూడా ప్రైవేట్ విద్యను పొందాలని అభ్యర్థులతో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ తీసుకువచ్చిందని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా ఎంపికైన నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎంపిక చేసిన ప్రైవేట్ స్కూళ్లలో విద్యను అందించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అలా ఎంపిక చేసిన మీ పాఠశాలలలో చదివే విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల ఫీజులను ప్రభుత్వం మీకు చెల్లిస్తున్నందున విద్యార్థులను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా ప్రతి విద్యార్థికి స్కూల్ యూనిఫామ్, నోట్ బుక్స్ అందజేయాలని ప్రభుత్వం మీకు నిధులు తప్పకుండా విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్సీ డిఓ కవిత, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# హాల్ మార్క్‌పై అవగాహన సదస్సు

**-ఆల్ మార్క్ ఉన్న బంగారం కొన్నట్లయితే మీరు స్వచ్ఛమైన బంగారం కొన్నట్లే**
**-బి ఐ ఎస్ హెచ్ఎంఆర్ ప్రశాంతి మేడం**



**నవభారత్ సిద్దిపేట నియోజకవర్గం ప్రతినిధి జులై 03** సిద్దిపేట అర్బన్ ఇంద్రకాంతి మహిళా సంఘం భవన్లో ఈరోజు కన్స్యూమర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుంభాల రవీందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల శ్రీనివాస్ సబ్ అధ్యక్షత నిర్వహించారు. సిద్దిపేట ఐకెపి మహిళ సీఐలకు కన్స్యూమర్ మహిళా అసోసియేషన్ సభ్యులకు నిర్వహించిన సభ బ్యూరో యాఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి ఐ ఎస్ హెచ్ఎంఆర్ ప్రశాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు ఆల్ మార్క్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆల్ మార్కు అంటే మీకు తెలుసా. ఆల్ మార్క్ ఉన్న బంగారం కొన్నట్లయితే మీరు స్వచ్ఛమైన బంగారం కొన్నట్లే. స్మార్ట్ ఫోన్ లో బిఐఎస్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని బంగారం నాణ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ మూడు గుర్తులు తప్పనిసరిగా చూసుకోవాలి ఒక వస్తువు కొనుగోలు చేసేటప్పుడు ఐఎస్ మార్కు ఉన్నదా లేదా కచ్చితంగా చూడాలని అన్నారు. నాణ్యత భద్రత విషయంలో జాగ్రత్తగా పాటించాలని అన్నారు. బంగారం హాల్ మార్కు ఉంటేనే కొనుగోలు చేయాలని అన్నారు. ఏదైనా పొరపాటున బిఎస్ మార్కు లేకుంటే బంగారం కొన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. ఫిర్యాదు కూడా చేయచ్చని వారు అన్నారు. ఫిర్యాదుదారులను పేర్లను రహస్యంగా ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో రీసెర్చ్ పర్సన్ గోవిందం అబాకస్ మ్యాథమెటిక్స్ డి మురహరి టీచర్ ఏపీఓ ధర్మసాగర్ కన్స్యూమర్ అసోసియేషన్ అధికార ప్రతినిధి బండమీది మల్లయ్య. ఆస బాబు. ఆర్టిఏ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి. మహిళ మండల అధ్యక్షురాలు కావ్య. మండల సమైక్య కార్యదర్శి జ్యోతి. కోశాధికారి రజిత. మహిళా కన్స్యూమర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు నెల్లుట్ల నరసవ్వ. చంద్రకళ. ఆస ముత్యం. దుబ్బాక పరుశురాములు. మామిండ్ల రాణి. లక్ష్మి. మహమ్మద్ పైసద్దీన్. నరేష్ గడ్డం. పరశురాములు. జాంగిర్ మహిళా సంఘాల ప్రతినిధులు మలబార్ గోల్డ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్.

**విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలుకు సిద్ధం అవ్వండి.**
**విద్యా కాషాయీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం.**
**పెండింగ్ స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి.-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.**



**నవభారత్ కొత్తగూడెం జులై 03** విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్‌లి అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు సమానమైన విద్యను అందించాలని డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్( బిఎన్ఇజిఎ ) అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ మాట్లాడుతూలి పూర్తిస్థాయి వార్డెన్లు లేక సంక్షేమ హాస్టల్లో సమస్యలతో విలియతాండనం చేస్తున్నాయని సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన సమస్యల నిలయంగా ఉన్నాయని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్క అజిత్, యూ హరీష్, షాహిద్, రణధీర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో మాజీ జిల్లా సహాయ కార్యదర్శి %ంఎ% చాంద్ పాషా, జిల్లా కార్యదర్శి ఎస్ కే పహీమ్ దాదా, అధ్యక్షుడు జర్పుల ఉపేందర్, గుండాల సుజన, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బతుల సాయి, వినయ్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సులు





**నవభారత్ హాలియా జులై 3** తిరుమలగిరిసాగర్ మండల హెడ్ క్వార్టర్స్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏ,కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "బంగారు భవిష్యత్తు బాటలో తప్పటడుగులు వద్దు..!" అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గెస్ట్ స్పీకర్ విద్యాదాన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్, రియల్ పేజ్ కంపెనీ డైరెక్టర్ ఈదర ప్రసన్న గారు విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలే మన దేశపు భవిష్యత్తు అని వారు ఎప్పుడు కూడ తమని తక్కువ అంచనా వేసుకోకూడదని ఆత్మవిశ్వాసం తో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రూప్ యాక్టివిటీస్ నిర్వహించి విద్యార్థులలో ఉత్తెజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఏ,కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది విద్యార్థులకు పోక్సో చట్టం 2012 గురించి అవగాహనా కల్పించారు అదే విధంగా విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి ప్రేరణలు లోను కాకుండా లక్ష్య సాధన దిశగా ప్రతి అడుగు వేయాలని దృఢ సంకల్పం తో అద్భుతాలు సాధించి కన్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పుట్టిన ఊరు కి మంచి పేరు తేవాలని వారి లక్ష్య సాధనలో ఏ,కే ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులకి విజేతల జీవిత విశేషాలు తెలియజేసి వారి లో నూతన ఉత్తెజాని నింపారు, విద్యార్థులకు బహుతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ కవిత,ఉపాధ్యాయులు హిమ బిందు, కృష్ణవేణి,పుష్పలత,విమల,బ్యూలా, శిరీష,విజయ్, ఏ,కే ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్, బొమ్మిశెట్టి రామలింగయ్య, గంగుల మహేష్, కరాకుట్ల వరుణ్, బత్తుల సుమంత్, రవి తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగిలించబడిన ద్విచక్రవాహనాలు

**బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ జులై 03** వరంగల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజు వారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన 2024 డిసెంబర్ నెల నుంచి ఇప్పటివరకు దొంగిలించి నడుపుతున్న 10 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు ( బాధితులకు) అప్పగించడం జరిగినది. అందులో భాగంగా గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు మహబూబాబాద్ కి చెందిన ద్విచక్రవాహనాన్ని అట్టి వాహన యజమానికి అందించడం జరిగినది. టి ఎస్ 26 ఎఫ్ 2961 నంబర్ గల ఈ వాహనం దొంగిలించబడిదని 2022 మే నెల లో మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదుచేయబడినది.ఇప్పటి వరకు అప్పగించిన 10 ద్విచక్ర వాహనాల లో 9 వాహనాల పై కరీంనగర్ 1టౌన్, కొండాపూర్, సదాశివపేట, రాజన్నసిరిసిల్ల, ఆకివీడు (ఆంధ్రప్రదేశ్), ధర్మసాగర్, సుబేదారి, గోదావరిఖని, మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ల లో. ఎఫ్ ఐ ఆర్ కాబడినవి. మరియొక వాహనం కాటారం (భూపాలపల్లి జిల్లా) కి సంబంధించినది. వాహనాల తో పాటు దొరికిన నేరస్తులను సంబంధిత పోలీస్ వారికి అప్పగించడం జరిగినది. ఈ కార్యక్రమం లో టి సత్యనారాయణ ఏ సి పి ట్రాఫిక్ వరంగల్, హనుమకొండ ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో సమస్యలపై ఎంపీ ఈటెలకు వినతిపత్రం



**కుత్బుల్లాపూర్, నవభారత్, జూలై 03:** నిజాంపేట్ లో నెలకొన్న సమస్యలను బీజేపీ నిజాంపేట్ అధ్యక్షులు భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఎంపి ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ఒక వినతిపత్రం అందజేశారు. నిజాంపేట్ లోని ఆయా డివిజన్లలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎంపీ ఈటలకు భిక్షపతి యాదవ్ వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో నిజాంపేట్‌లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో కూడా నిజాంపేట్ అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. దీంతో స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ నిజాంపేట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని, ఎంపీ నిధుల కింద కొన్ని పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా జనరల్ సెక్రెటరీ గిరివర్ధన్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ సచిన్, ట్రెజరర్ శ్రీనాథ్, సెక్రెటరీ బాబు చౌదరి, సురేష్, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, ఎక్స్ సర్వీస్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి -సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి



**రామన్నపేట జూలై 3 నవభారత్**

లి రేషన్ కార్డు దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వేగవంతం చేసి అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు అంది ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదలకు సకాలంలో రేషన్ కార్డును అందివ్వాలని అన్నారు. దరఖాస్తు చేసుకొని 15 రోజులు గడుస్తున్న రోజు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ,మీ సేవకేంద్రాల చుట్టూ ప్రజలు తిరగాల్సి వస్తుందనిఅన్నారు. అధికారులు భూభారతి పేరుతో గ్రామాలలో తిరగడం మూలంగా దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు. తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి నూతన కార్డులను అందివ్వాలని అన్నారు. దరఖాస్తుకు స్పందించిన తహసిల్దార్ సెక్షన్ అధికారులను పిలిచి సమీక్షించి వెంటనే పూర్తి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్,మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రావణ్ కుమార్ ప్రజానాట్యమడుగు జిల్లా అధ్యక్షుడు గంటపాక శివ కుమార్, శాఖా కార్యదర్శులు గోగు లింగస్వామి శానకొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్, ఆమనగంటి శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడుదొడ్డి కొమురయ్య వర్ధంతిని జయప్రదం చేయండి.వెంకట్రాములు



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జూలై 3:**

నిజాం నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని జూలై 4న ఘనంగా నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆప్రకటనలో మాట్లాడుతూ ఎట్టి చాకిరికి, దొరల దౌర్జన్యాలకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం కష్టానికి తగిన ప్రతిఫలం కోసం జరిగిన పోరాటంలో ముందుండి తుపాకీ తూటాలకు బలైన కొమురయ్య చిరస్మరణీయుడన్నారు. ఆయన అందించిన స్ఫూర్తితో పోరాటం ఉధృతంగా జరిగి విజయవంతమై రాచరిక పాలన అంతమై హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనమైంద న్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు పాలిస్తున్న పాలకుల విధానాలవల్లఅమరులుఆశించినసమాజం నిర్మాణం కాలేదన్నారు. నేటికీ నయా జమీందారీ భూస్వామ్య పెట్టుబడిదారి దోపిడివిధానంకొనసాగు తున్నదన్నారు. భూ సమస్య పరిష్కారం కాలేదని, పేదలకు సాగు భూముల కోసం ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయని ,శ్రమకు తగిన ఫలితం లభించక ఎట్టి చాకిరి, శ్రమ దోపిడీ వివిధ రంగాల్లో కొనసాగుతూనే ఉందన్నారు. కుల వివక్షత ,ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీనవర్గాలపై మహిళలపై దాడులుదౌర్జన్యాలుజరుగుతున్నాయని, రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాలకు అందని

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్

**నవభారత్ దుబ్బాక జూలై 03.**



దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం గురువారం దుబ్బాక మున్సిపల్ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన నారం కిషన్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద 35,500 రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, కాశీ విశ్వనాథ దేవస్థానం చైర్మన్ ఆకుల దేవేందర్, 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తునికి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా టిడిపి నేతల సుపరిపాలనలో తొలి అడుగు



**(చింతూరు,నవభారత్,జూలై 3)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనను పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా, గురువారం చింతూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్సాహభరితంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్ళి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చర పత్రికల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు, 349 క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళ నేని.నరసింహారావు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పరిపాలన అంటేనే అభివృద్ధి అని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటేనే విజన్ అని ఆయన అన్నారు. నియోజక వర్గ శాసన సభ్యురాలు మిరియాల.శిరీష దేవి నేతృత్వంలో నియోజక వర్గం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ పొదిలి.రామారావు, యూనిట్ ఇంచార్జ్ ముత్యాల.శ్రీరామూర్తి, భూత్ ఇంచార్జ్ కారం.సత్యవతి, వాస.శ్రీరామరెడ్డి, కట్ట.శంకర్, మండల నాయకులు ఇళ్ల.చిన్నారెడ్డి, మల్లెల.వెంకటేశ్వరావు, గడ్డం.సురేష్ చౌదరి, శీలం.తమ్మయ్య, పల్లాల.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో స్టాప్ డయేరియా, పీడియాట్రిక్ టీబి, డయాబెటిక్ టైప్ వన్ సర్వే సేవలు పర్యవేక్షణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ జూలై 03**

గ్రేటర్ వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల తో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ గురువారం ఖిలా వరంగల్ అంగన్వాడి సెంటర్లో, స్టాప్ డయేరియా, పీడియాట్రిక్ టీబి, డయాబెటిక్ టైప్ వన్ సర్వే సేవలు పర్యవేక్షించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం లో సాధారణంగా పిల్లలలో తీవ్రమైన నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, జ్వరం వస్తాయి అలా వచ్చినప్పుడు తల్లిపాలు త్రాగకపోవడం, జ్వరం రావడం, అరికాళ్ళు అరిచేతులు పసుపు రంగులో మారడం, ప్రతిదీ వామిటింగ్ చేసుకోవడం, ఆసక్తి లేకుండా ఉంటూ అపస్మారక స్థితి లోకి వెళ్లడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండడం, మూర్ఛ రావడం అనారోగ్యానికి గురికావడం, లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆశా కార్యకర్త, ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడీ టీచర్ వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్ లేదా సిరప్ తీసుకొని వైద్య సిబ్బంది సలహా ప్రకారము బిడ్డలకు ఇవ్వవలసిందిగా తెలిపినారు. ఇవి 14 రోజులు వరుసగా తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని వివరించినారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో టీబీ వ్యాధి లక్షణాలను గుర్తించకపోవడం వలన వారిలో మరణాల శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రెండు వారాల కంటే ఎక్కువగా తగ్గు ఉండడం, బరువు తగ్గడం, మెడ పైన గడ్డలు ఏర్పడడం, జ్వరము ఉండడం లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో ఆ బిడ్డకు పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్సలు అందించాలని కోరినారు.



మధుమేహ వ్యాధి టైప్ వన్ లో ఇన్సులిన్ తీసుకోవడం జరుగుతుంది. అలాంటి వ్యక్తులను గుర్తించడానికి వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తుంది. డయాబెటిక్ టైప్ వన్ ఉన్నవారు వారి పేరును నమోదు చేయించుకోవాలి, అనంతరం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారికి ఉచితంగా ఇన్సులిన్ ఇవ్వబడును. ప్రజలు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయం తో పై వ్యాధులకు తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరినారు. పరిసరాల పరిశు భ్రత పాటించకుంటే దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే నీళ్ల విరేచనాలు, రక్త విరోచనాలు మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్, ఆశ కార్యకర్త సుస్మిత, అంగన్వాడి టీచర్ శశికళ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బీరన్న బోనాల ఉత్సవానికి బందోబస్తు కల్పించండి

## మిల్స్ కాలనీ సిఐని కోరిన కరీమాబాద్ బీరన్న దేవస్థాన కమిటీ

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ జూలై 03**



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ 40 వ డివిజన్ కరీమాబాదులో జులై 6న తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని కురుమ కులస్తులు చేపట్ట నున్న బీరన్న బోనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు కల్పించాలని, కోరుతూ ఆలయ కమిటీ అధ్యక్షులు కోరె కృష్ణ కురుమ కోరారు. గురువారం ఆలయ కమిటీ అధ్యక్షులు కోరె కృష్ణ ఆధ్వర్యం లో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బందోబస్తు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరె కృష్ణ మాట్లాడుతూ ఈనెల 6న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పట్టు వస్త్రాలు, జాతీయ జెండాను చేత భూనీ పురవీధుల గుండా తిరుగుతూ ఆలయానికి చేరుకొని ఆలయంలోని చెట్టుపై జాతీయ జెండాను కడతామన్నారు అనంతరం మధ్య 2 గంటల సమయం లో నెత్తిన బోనాలతో దారి పొడవున బీరన్నల విన్యాసాలతో బోనాలు సాగుతాయన్నారు. బోనాలన్నీ కరీమాబాదు లోని బురుజు సెంటర్లోకి రాగానే గావుపట్టే కార్యక్రమం ఉంటుందన్నారు. గావును తిలకించేందుకు వందలాదిమంది ప్రజలు అక్కడకు వస్తారన్నారు. గావు పట్టే సమయంలో ప్రజా ప్రతినిధి పలు పార్టీల నాయకులు రావడం తో అక్కడ కొద్దిగా తోపులాట జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా చర్యలు చేపట్టాలని కోరారు. కరీమాబాద్ బురుజు సెంటర్ ను పరిశీలించిన సీఐ బొల్లం రమేష్, ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపల్ల రవి, ఉపాధ్యక్షులు కడారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మురికి రాజు, సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్, కోశాధికారి నరిగే లక్ష్మణ్, కుల పెద్దలు దయ్యాల పురుషోత్తం, మండల రాజు, ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం, మండల కొమురెల్లి, కోర కుమారస్వామి, బండారి రాజేశ్వర్, ఆర్గనైజర్స్ నంద నవీన్,గొట్టే సదానందం, గొట్టే మల్లేశం, కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి, వాసవి శ్రీనివాస్, ఎమ్మె వేణు, కోరే రమేష్, అన్న శ్రీనివాస్, మురికి చిన్న రవి, కంచ మెట్టయ్య, కొమ్ము రాజు, కాటన్ సతీష్, బండారి మల్లేశం, కురుమకులస్తులు పాల్గొన్నారు .

# బిఐఎస్ ఆధ్వర్యంలో హాల్ మార్క్ పై అవగాహన సదస్సు

## ఆల్ మార్క్ ఉన్న బంగారం కొన్నట్లయితే మీరు స్వచ్ఛమైన బంగారం కొన్నట్లే. బి ఐ ఎస్ హెచ్ఎంఆర్ ప్రశాంతి.

**నవభారత్ సిద్దిపేట జూలై 03.**




సిద్దిపేట అర్బన్ ఇంద్రకాంతి మహిళా సంఘం భవన్లో గురువారం కన్స్యూమర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుంభాల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించారు. సిద్దిపేట ఐకెపి మహిళ సీఐలకు కన్స్యూమర్ మహిళా అసోసియేషన్ సభ్యులకు నిర్వహించిన సభ బ్యూరో యాఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి ఐ ఎస్ హెచ్ఎంఆర్ ప్రశాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినియోగదారులు ఆల్ మార్క్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆల్ మార్కు అంటే మీకు తెలుసా? ఆల్ మార్క్ ఉన్న బంగారం కొన్నట్లయితే మీరు స్వచ్ఛమైన బంగారం కొన్నట్లేనని, స్మార్ట్ ఫోన్ లో బిఐఎస్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని బంగారం నాణ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ మూడు గుర్తులు తప్పనిసరిగా చూసుకోవాలన్నారు. ఒక వస్తువు కొనుగోలు చేసేటప్పుడు ఐఏఎస్ మార్కు ఉన్నదా లేదా కచ్చితంగా చూడాలని అన్నారు. నాణ్యత భద్రత విషయంలో జాగ్రత్తగా పాటించాలని అన్నారు. బంగారం హాల్ మార్కు ఉంటేనే కొనుగోలు చేయాలని అన్నారు. ఏదైనా పొరపాటున బిఏఎస్ మార్కు లేకుంటే బంగారం కొన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదు కూడా చేయచ్చని అన్నారు. ఫిర్యాదుదారులను పేర్లను రహస్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ పర్సన్ గోవిందం, అబాకస్ మ్యాథమెటిక్స్ డి మురహరి, టీచర్ ఏపీఓ ధర్మసాగర్, కన్స్యూమర్ అసోసియేషన్ అధికార ప్రతినిధి బండమీది మల్లయ్య, ఆస బాబు, ఆర్టిఏ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, మహిళ మండల అధ్యక్షురాలు కావ్య, మండల సమైక్య కార్యదర్శి జ్యోతి, కోశాధికారి రజిత, మహిళా కన్స్యూమర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు నెల్లుట్ల నరసవ్వ, చంద్రకళ, ఆస ముత్యం, దుబ్బాక పరుశురాములు, మామిండ్ల రాణి, లక్ష్మి, మహమ్మద్ పైసద్దీన్, నరేష్ గడ్డం, పరశురాములు, జాంగిర్ మహిళా సంఘాల ప్రతినిధులు మలబార్ గోల్డ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం పాల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన సిల్వేరు వెంకటయ్య

**రామన్నపేట జూలై 3 నవభారత్**



సిరిపురం పాల ఉత్పత్తి దారుల సంఘంలో జరి గిన ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి సిల్వేరు వెంక టయ్య నూతన చైర్మెన్ గా ఎన్నిక కావడం జరిగింది . ఈ సందర్భంగా వెం కటయ్య మాట్లాడుతూ పాల రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంఘాన్ని లాభాల బాటలో పయనించేలా మరింత ముందుకు తీసుకె ళ్తానని అన్నారు. ఎన్నికకు సహక రించిన పాల ఉత్పత్తి దారులకు డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన వెంకటయ్యకు సిపిఎం నాయకులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ పాల సంఘం చైర్మన్ లు తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# గుంతల మాయమైన రోడ్లలో వరి నాట్లతో సిపిఎం నిరసన

## దుబ్బాక గ్రామంలో ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే పూడ్చి నూతన రోడ్డు వేయాలిలి

**రామన్నపేట జులై 3 నవభారత్**



దుబ్బాక గ్రామంలో గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రామన్నపేట -అమ్మనబోలు ప్రధాన రోడ్డును నూతనంగా నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు. దుబ్బాక గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో చెరువును తలపిస్తున్న రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలపడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట- అమ్మనబోలు రోడ్డు వర్షాలకు గుంతల మయంగా మారి ప్రమాదాలు కు కారణమవుతుందని అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని వర్షం వస్తే రోడ్లు మొత్తం చెరువుమయంగా మారి ప్రజలు ఇబ్బందిగా మారుతున్నారని వెంటనే అధికారులు నూతన రోడ్డు వేసి దుబ్బాకలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన తక్షణ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి రామన్నపేట ఆర్%అ%బి కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గట్టు నరసింహ, పైళ్ళ పాపయ్య,డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్, గుండాల అనిల్, పుట్టల ఉదయ్ కుమార్,గాదె రాజకుమార్,గట్టు సుందర్, పైళ్ల లింగస్వామి,గుండాల అక్షిత,గట్టు రమణ,గుండాల సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటించాలి

**వర్ష విపత్తును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధం. -జిల్లా వ్యాప్తంగా పునరాసా కేంద్రాలు ఏర్పాటు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ జూలై 3:**

జూలై, ఆగస్టు మాసాలలో జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారులు సూచనలు సలహాలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 61గ్రామాలు వర్ధముక్కు గురి అయ్యే అవకాశం ఉందని, 970 శితలవస్థ లో ఉన్న ఇండ్ల కుటుంబాల యజమానులను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు భారీ వర్షాల సందర్భంగా వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రమాద స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 800 చెరువులు ఉండగా 13 చెరువుల పెద్దవి ఉన్నాయని, నీటి ప్రాణంతో నిండా చెరువులను ముందస్తుగా గమనించడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుత వర్షాకాలంలో లోతట్టు గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో ఉండే పరిస్థితి ఉండడంతో వారికి సరిపడా నిత్యవసర సరుకులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచుతున్నామని, అధికారులు మొదటి హెచ్చరిక చేయగానే ఆయా గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి 24 గంటల పాటు అధికారులు విధులు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రమాద పరిస్థితిలో ఉన్న 30 గ్రామాల ప్రజలకు రిస్క్ జాకెట్లను పంపిణీ చేయడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచి నాలుగు బోట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను పర్యటించే పర్యాటకులు నీటి ప్రవాహాలలో దిగవద్దని, దట్టమైన అడవి ప్రాంతాలకు వెళ్ళవద్దని అన్నారు.







వర్షపు విపత్తుని ఎదుర్కోవడానికి పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, వైద్యశాఖ, విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశామని, లోతట్టు ప్రాంతాల లోని గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్య అధికారులకు తెలిపారు. 58 పునరావాస కేంద్రాలలో 15 వేల మంది ఉండే విధంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుత వర్షాకాలంన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S,RNI NO: APTEL/2009/28704 Call: 9393725726,navabharathdaily@gmail.com